క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ మెంటనెన్స్ కోసం నేడు (ఆదివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈఈ అశోక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి అర్బన్: నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఆధ్వర్యంలో వైద్యాధికారులు, సిబ్బంది నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఎన్‌సీయూ పీడియాట్రిషన్, పాలిటియ్‌కేర్ ఫిజిషన్, ఎంఎల్‌హెచ్‌పీ(8 పోస్టులు), క్వాలిటీ మేనేజర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అన్ని రకాల విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 23వ తేదీ వరకు డీఎంహెచ్ఓ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు రూ.300, ఇతరులు రూ.500 బ్యాంక్ డీడీ తీయాల్సి ఉంటుందన్నారు. వివరాలకు జిల్లా వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

ఐటీఐలో ప్రవేశానికి..

కాటారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సెవెన్త్ ఫేస్‌లో భాగంగా వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భిక్షపతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌సీవీటి ప్యాట్రన్ కింద కోపా, డ్రాట్స్మన్ సివిల్ విభాగాల్లో సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. కోపా 16, డ్రాట్స్మన్ సివిల్ విభాగంలో 24 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని కళాశాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

నిధుల కేటాయింపుపై హర్షం



కాటారం: మండలంలోని ఒడిపిలవంచ నుంచి గూడురు వరకు 2.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి శనివారం కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. గత కొన్నేళ్లుగా రహదారి సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రజల ఇబ్బందులు తెలుసుకున్న మంత్రి శ్రీధర్‌బాబు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడి రవికుమార్, నాయకులు మూల నరోత్తం రెడ్డి, భగవాన్‌రెడ్డి, ఎలవేని రాజేందర్, కర్రు నారాయణ, పుల్లారెడ్డి, వెంకట్‌రాజ్, సిరోజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిపులను విడుదల చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రారంభించి, అమలు చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అదే ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థులపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను ఓట్లతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేయాలని కోరారు. మూడు సంవత్సరాలుగా సంక్షేమ విద్యార్థులకు ఫీ జులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. సతీష్, ప్రవీణ్‌కుమార్, వెంకటేష్, రమేష్, భగత్, మహేందర్ పాల్గొన్నారు.

భూమి పూజ

టేకుమట్ల: మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు విశ్వహిందూ పరిషత్ సభ్యుడు, బీజేపీ నాయకుడు కొల్గూరి రమేశ్ ఆధ్వర్యంలో శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి, సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బీజేపీ నాయకులు, విశ్వ హిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగుల గ్రామానికి చెందిన పసుల మల్లయ్య గోదావరిలో చేపల వేటకు వెళ్లి ప్రమాదశాత్తు పడి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి శనివారం గ్రామస్తులు మానెం మహేష్, వడ్లకొండ సమ్మయ్య, ఒద్ది చంద్రయ్య, మానెం లక్ష్మయ్య, మచ్చ వెంకటేష్, గారె శంకర్, మచ్చ కిష్టయ్య ఆర్థికసాయం అందజేశారు.

పొంచి ఉన్న ప్రమాదం

- రహదారిపై ఏర్పడిన గుంతలు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



చుంచుపల్లి సమీపంలో ప్రమాదకరంగా గంత



బ్రాహ్మణపల్లి వద్ద..

మంగపేట: మండలంలోని ఏటూరునాగారం-బూర్గంపాడు ప్రధాన రోడ్డుపై వివిధ చోట్ల గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ఏమాత్రం వాహనదారులు అప్రమత్తంగా లేకపోయినా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా కమలాపురం మంగపేట గ్రామాల మధ్య దొంగల ఒర్రెపై నిర్మించిన మినీ బ్రిడ్జికి ఇవైపులా 50 మీటర్ల వరకు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా తయారయ్యాయి. పొదుమూరు రైతువేదిక ఎదుట, పబ్లిక్ టాయిలెట్స్ సమీపంలోని మలుపు, కోమటిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద అదే పరిస్థితి. తిమ్మంపేట, మల్లూరు గ్రామాల మధ్య 10 మోరీల కల్వర్టు వద్ద, చుంచుపల్లి పాలాయిగూడెం గ్రామాల మధ్య, బ్రాహ్మణపల్లి అటవీశాఖ చెక్ పోస్టు వద్ద అధిక లోడుతో వందల సంఖ్యలో వచ్చిపోయే ఇసుక లారీల వలన కల్వర్టుల వద్ద రోడ్డు కుంగి గుంతలు ఏర్పడ్డాయి. గుంతలు ఏర్పడి నెలలు గడుస్తున్న ఆర్ అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదు. గుంతల వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు స్థానికులు గుంతల్లో కర్రలు ఉంచి వాటి ప్రమాదాన్ని సూచిస్తు ఎర్రని వస్త్రాలను కట్టి ఉంచారు. మండలంలో ప్రధాన రోడ్డుపై అటు వరంగల్ నుంచి ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులతో పాటు నిత్యం వందల సఖ్యలో ఇసుకల లారీలు, ఇతర ప్రైవేటు వాహనాల రద్దీతో ఉంటుంది. అధికారులు మాత్రం మరమ్మతులు చేపట్టేందుకు నిద్రమత్తు వీడటం లేదని స్థానికులు వాపోతున్నారు. దీంతో అధికారుల తీరుపై వాహనదారులు, ప్రజలు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీతోనే పేదల ఆర్థికాభివృద్ధి



సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్న సురేందర్

ఏటూరునాగారం: బీజేపీతోనే పేద ప్రజల ఆర్థికాభివృద్ధి సాధ్యమని గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సభ్యత్వాలను పలువురికి సురేందర్ అందజేసి మాట్లాడారు. ఇంటింటా తిరుగుతూ బీజేపీ సభ్యత్వ నమోదు చేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి దేశంలో అన్ని వర్గాల ప్రజలకు మద్దతు ఉందని, ప్రతి ఒక్కరూ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బర్లపురి నరేష్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల బుచ్చయ్య, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గండెపల్లి సత్యం, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్దన్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎండి యాకుబ్ పాషా, నాయకులు కందడి ఎలేందర్, ఈఈక మహాలక్ష్మి, వినుకోళ్ల చక్రవర్తి, పలక గంగా, హరిబాబు, కర్నె సంపత్, రామకృష్ణ, పూనెం భాస్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వెంకటాపురం(కె): పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామని వైద్యాధికారి వినయ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వీరభద్రవరం, పాత్రాపురం, నూగూరు, మరికాల గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పవన్, స్నేహ, సాహేల్, సిబ్బంది జ్యోతి, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపిక పూర్తి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈఓ శ్రీనివాసులు

ములుగు రూరల్: జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల ఎంపిక పూర్తయినట్లు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండలంలోని బండారుపల్లి గురుకుల పాఠశాలలో 17 సంవత్సరాల విభాగం, 14 సంవత్సరాల విభాగంలో బాలబాలికలకు వాలీబాల్, ఖోఖో క్రీడలు నిర్వహించి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపికైన విద్యార్థులు నేడు (ఆదివారం) ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపిక కార్యక్రమం జవహర్‌లాల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు స్టడి సర్టిఫికెట్, ఆదార్‌కార్డులను వెంట తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ సెక్రటరీ బల్గూరి వేణు, సమగ్ర శిక్ష అధికారులు రాజు, సాంబయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అమృత రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయయుల సంఘం అధ్యక్షుడు గుండబోయిన మల్లయ్య, ఆదినారాయణ, నాగేందర్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

భూపాలపల్లి అర్బన్: రాష్ట్రంలో కామన్ విద్యా విధానాన్ని ప్రారంభించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించాలని విద్యా పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కొమురయ్య భవనంలో 'తెలంగాణ విద్యారంగం, సమస్యలు, సవాళ్లు, కర్తవ్యాలు' అనే అంశంపై శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో చదువుకుంటున్న విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందాలంటే కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయకుండా ప్రభుత్వం ఇంటిగ్రెటెడ్ గురుకులాలను నిర్మించడం, యూనివర్సిటీలను పట్టించుకోకుండా స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తూ కార్పొరేట్ పెట్టుబడి శక్తులకు ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల, విద్యా పరిరక్షణ కమిటీ సభ్యులు సేవానాయక్, రమణారెడ్డి, జగపతిరావు, తిరుపతి, ప్రవీణ్, జోసెఫ్, సమ్మయ్య, లక్ష్మణ్, రాములు, కాంతారావు పాల్గొన్నారు.

సొంతింటి పథకం అమలు చేయాలి

భూపాలపల్లి అర్బన్: సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీసీఐ సభ్యుడు మంద నరసింహరావు డిమాండ్ చేశారు. ఏరియాలోని కేటీకే 8వ గనిలో శనివారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహరావు మాట్లాడుతూ.. సొంతింటి పథకం కోసం సీఐటీయూ మూడేళ్లుగా పోరాటాలు చేస్తుందన్నారు. ఫలితంగా సింగరేణిలో ఎన్నికల ముందు అన్ని యూనియన్లు, అన్ని రాజకీయ పార్టీలు సొంత ఇంటి పథకం అమలు చేయటానికి ఎన్నికల్లో వాగ్దానం ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కార్మికులకు ఒక్కొక్కరికి 250 గజాల చొప్పున స్థలం కేటాయించటంతో పాటు కోలిండియాలో అమలవుతున్న రూ.30 లక్షల వడ్డీ లేని రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి కంపెటి రాజయ్య, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పైప్‌లైన్‌కు మరమ్మతు



మరమ్మతు చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

వెంకటాపురం(కె): మిషన్ భగీరథ పైపులైన్ లీకులతో తాగు నీరు కులుషితముతుంది. దీంతో 'సాక్షి'లో 'భగీరథ పైప్‌లైన్ల లీకేజీ' అనే శీర్షికన శనివారం కథనం ప్రచురించడం జరిగింది. ఈ మేరకు అధికారులు స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని పాత మార్కెట్ సెంటర్‌లో మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు నిర్వహించారు. అనంతరం మెన్‌హోల్ శుభ్రం చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న అప్సర్ పాషా

కన్నాయిగూడెం: మండలంలోని ముప్పనపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణాన్ని కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి శనివారం ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.అప్సర్ పాషా, మండల ఇన్‌చార్జ్ జాడి రాబాబు, అబ్బు రమేశ్, రాజబాబు, సీధరి సుమన్, నర్సింహారావు, కటకం మల్లయ్య, వెంకటయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు నగదు అందజేత

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు పట్టణ కిరాణా వర్తక సంఘం వ్యాపారులు రూ.1,00,116లక్షల నగదును పోలీసులకు శనివారం అందజేశారు. డీఎస్పీ కార్యాలయంలో చాంబర్ ఆఫ్ కామర్స్ పట్టణ అధ్యక్షుడు రాంచందర్ చేతుల మీదగా పోలీసులకు అందజేశారు. పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారులు ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సంపత్‌రావు, సీఐ నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీల స్వాధీనం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం ఎల్‌అండ్‌టీ రోడ్డులోని మేడిగడ్డ వద్ద ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న మూడు ఇసుక లారీలను ఎస్సై పవన్‌కుమార్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. శనివారం పలిమెల మండలం పంకెన, మహదేవపూర్ మండలం పెద్దంపేట ఇసుక క్వారీల నుంచి ఓవర్‌లోడుతో తరలి వస్తున్న ఇసుక లారీలను వేబ్రిడ్జి వద్ద తూకం వేశారు. నిబంధనల ప్రకారం అధిక లోడు ఉండడంతో ఎస్సై లారీలను సీజ్ చేశారు. పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అధిక లోడుతో ఇసుక లారీలను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పిడుగుపాటుతో గేదె మృతి



కాటారం: కాటారం, మహాముత్తారం మండలాల్లో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఆయా గ్రామాల్లో సుమారు గంట పాటు వర్షం పడింది. మహాముత్తారం మండలం పెగడపల్లిలో కొర్ర సత్యంకు చెందిన గేదె పిడుగుపాటుతో మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. వర్షం కారణంగా కాటారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సిబ్బంది స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టి సరఫరా పునరుద్దరించారు.

పాడిగేదెల సంరక్షణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రమేశ్

మంగపేట: జ్యోతి మండల సమాఖ్య ఆధర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా లబ్ధిదారులకు పాడిగేదెలు, పెరటికోళకల పంపకంపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి వడ్డెపల్లి రమేష్ మాట్లాడుతూ.. గేదెల సంరక్షణ, వాటికి సంక్రమించే వ్యాదులు, వాటికి వేయాల్సిన టీకాలు, పాలదిగుబడి పొందేందుకు తదితర అంశాలపై పూర్తి మెలుకువలపై అవగాహన కల్పించారు. పెరటి కోళ్ల పెంపకం, వాటికి వచ్చే వ్యాధుల నివారణకోసం తీసుకోవాల్సిన పలు రకాల సూచనలు చేశారు. అనంతరం ఐకేపీ(సెర్ప్) డీపీఎం లీలాకుమారి మాట్లాడుతూ.. పొదుపు సంఘాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. పథకం ద్వారా పొదుపు సంఘాల మహిళలకు పాడిగేదెలు, పెరటి కోళ్ల పెంపకం కోసం స్త్రీనిధి ద్వారా రుణాలు అందిస్తున్నామన్నారు. అవకాశాన్ని పొదుపు సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం అప్పారావు, సీసీలు, వీవోఏలు, గ్రామసమైఖ్య ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు



క్షయవ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకున్న వారితో సిబ్బంది

మంగపేట: మండలంలోని చుంచుపల్లి పీహెచ్‌సీలో వైద్యాధికారి చిన్నపెల్లి యమున ఆధ్వర్యంలో శనివారం క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి యమున మాట్లాడుతూ.. పీహెచ్‌సీ పరిధిలోని మల్లూరు, నర్సింహాసాగర్, వాడగూడెం తదితర గ్రామాలకు చెందిన సుమారు 15 మందికి తెమడ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 15 రోజులకు పైబడి దగ్గు, తెమడతో బాధపడుతున్నట్లుగా గుర్తించిన వారందరిని ఆయా గ్రామాల ఏఎన్ఎం, ఆశవర్కర్ల సాయంతో పీహెచ్‌సీకి తీసుకువచ్చి వ్యాధి నిర్ధారణ కోసం తెమడ పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మందులతో క్షయవ్యాధి నయమవుతుందని ఎవరైనా ఎక్కు రోజులుగా దగ్గుతో బాధపడుతున్నట్లయితే వెంటనే పీహెచ్‌సీకి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పీహెచ్ఎన్ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత



స్వాధీనం చేసుకున్న వాహనం

ములుగు రూరల్: అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం మల్లంపల్లి వేబ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ వస్తుండగా వాటిని వెంబడించి మల్లంపల్లి శివమ్ గార్డెన్స్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. కాగా టీఎస్ 25టి 3899 నంబర్ గల వాహనంలో 3 ఆవులు, 3 ఎద్దులు, టీఎస్ 03యూడీ 1223 నంబర్ గల వాహనంలో 1ఆవు, 3 గేదేలు, 2 ఎద్దులను పట్టుకొని పశువులను గోశాలకు తరలించామని అన్నారు. ఈ మేరకు మహ్మద్ అన్వర్, జానపట్ల రాజ్‌కుమార్, ఎస్‌కె షకీల్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వాహనాల తనిఖీలో సిబ్బంది పాల్గొన్నారు.

గోవుల సంరక్షణ అందరి బాధ్యత



ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

ఏటూరునాగారం: గోవుల సంరక్షణ అందరి బాధ్యత అని బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ సుంకరి ప్రవీణ్ అన్నారు. శుక్రవారం అక్రమంగా డీసీఎంలో తరలిస్తున్న గోవులను రక్షించి, నిందితులపై కేసు నమోదు చేసినందుకు బజరంగ్ దళ్ సభ్యులు ఎస్సై తాజొద్దీన్‌ను శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోవులు అంతరించి పోకుండా చూసుకోవాలన్నారు. ప్రతి భారతీయుడు గోవులను రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు పెయ్యల రాకేష్, బజరంగ్‌దళ్ కార్యదర్శి సురేష్, సంయోజక్ గారా మహేష్, సూరక్ష ప్రముఖ గంప సాయి కిరణ్, గోసంరక్షణ శాఖ అధ్యక్షుడు లోటపేటల అజిత్, విద్యార్థి ప్రముఖ్ లక్కీ సాగర్, నాయకులు నవీన్ మాటూరి జగదీష్, అభిషేక్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.2.60 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జెడ్పీ సీఈఓ, జిల్లా ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మీతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీతో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాని గుర్తు చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేగొండ, కొత్తపల్లిగోరి, చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన 92 మంది లబ్ధిదారులకు రూ.27 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అందజేశారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో పాటు తదితరులు ఉన్నారు.